www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 10 ఏప్రిల్ 2024
8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

మండుతున్న ఎండలు

అల్లాడుతున్న ప్రయాణికులు
పట్టణాల్లో ఏర్పాటు కాని చలి వేంద్రాలు
గుక్కెడు నీటి కోసం బాటసారుల పాట్లు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ఎల్‌నినో ప్రభావంతో జిల్లాలో ఎండలు మండిపోతున్నాయి. ఇప్పటికే 40 డిగ్రీలకు పైబడిఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9 దాటితే బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. రాత్రి 8 గంటలైనా ఎండ వేడిమి తగ్గడం లేదు. తప్పనిసరి పరిస్థితుల్లో రాకపోకలు సాగిస్తున్న బాటసారులు, ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రం కాకినాడ సహా పిఠాపురం, తుని, పెద్దాపురం, సామర్లకోట పట్టణాల్లో చలివేంద్రాల ఏర్పాటు ఆవశ్యకత ఎంతైనా ఉంది. మే నెల రెండో వారం ప్రారంభమైనా అధికారులు ఆ దిశగా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో వివిధ అవసరాల కోసం పట్టణాలకు వస్తున్న ప్రయాణికులకు గుక్కెడు తాగునీరు దొరక్క తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

వేసవి ఎండల్లో బాటసారుల దాహార్తిని తీర్చే చలివేంద్రాలు జిల్లా కేంద్రంతో బాటు పలు ముఖ్యమైన ప్రాంతాల్లో కరువయ్యాయి. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం వలన ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. అత్యవసర పనులు ఉంటే తప్ప ఎవరూ బయట తిరగకూడదని జాగ్రత్తలు చెబుతున్నారు. తరచూ తాగునీరు, చల్లని పానీయాలు సేవించాలని సూచనలు చేస్తున్నారు. ఎండ ఉన్నప్పటికీ తప్పక కాకినాడ నగరానికి జిల్లా నలుమూలల నుంచి వివిధ పనుల కోసం వస్తుంటారు. అలసట చెంది దాహార్తితో తాగునీరు లేక ప్రభుత్వ కార్యాలయాల్లో, మార్కెట్లలో, రహదారుల్లో ఇబ్బంది పడుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. గతేడాది నగరపాలక సంస్థ, మున్సిపల్ అధికారులు పదుల సంఖ్యలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా పలు స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పార్టీలు, ఆధ్యాత్మిక సంస్థలు కూడా చలివేంద్రాలను ఏర్పాటు చేసి వాటిని జూన్ నెల వరకు కొనసాగించేవారు.

గతేడాది కాకినాడ కలెక్టరేట్లో స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన చలివేంద్రం (ఫైల్)

ఎన్నికల నిబంధనలతో స్వచ్ఛంద సంస్థలు దూరం

ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ నిబంధనలు కారణంగా వ్యక్తులు, సంఘాలు, రాజకీయ పార్టీలు చలివేంద్రాలు ఏర్పాటు చేయలేదు. అయితే మున్సిపల్ చట్టం ప్రకారం కూడళ్లలో తాగునీరు సరఫరా చేపట్టాల్సిన బాధ్యత కార్పోరేషన్, మున్సిపల్ అధికారులపై ఉంది. కానీ అధికారులెవరూ ఈ విషయంలో పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాకినాడ స్మార్ట్ సిటీలో స్పెషల్ ఆఫీసర్‌గా ఉన్న కృతికా శుక్లా స్థానంలో కొత్త కలెక్టర్ జె.నివాస్ విధుల్లో చేరారు. ఎన్నికల నోటిఫికేషన్ దగ్గరవ్వడంతో ఉన్నతాధికారులు బిజీగా ఉన్నారు. ఈ కార్పోరేషన్‌లో పాలక వర్గం కాలం చెల్లిపోయి ఏడాదిన్నరయ్యింది. ప్రధానంగా ఖజానా కూడా ఖాళీ అవ్వడంతో సేవల వైపు దష్టి సారించే పరిస్థితి కనిపించడం లేదు. కేవలం వసూళ్లపైనే దష్టి పెట్టారని విమర్శలు అధికారులపై వస్తున్నాయి. స్మార్ట్ సిటీ స్థాయిగా ముఖ్య కూడళ్లలో శాశ్వత తాగునీరు సరఫరా షెల్టర్లు నిర్మించాల్సి ఉంది. కానీ ఎండలు ముదిరినా నేటికీ చలివేంద్రాల ఊసే ఎత్తడం లేదు. ఇటీవలి కాలంలో పలు ట్రాఫిక్ మార్గాల్లో మార్పు చేశారు. ఆర్టిసి బస్ స్టాప్ లు మారాయి.పూర్వ బస్ షెల్టర్లు తొలగించారు. ప్రయాణీకులకు నీడ 2లో..

ఖైదీలను ఉద్దేశించి మాట్లాడుతున్న జడ్జి ప్రత్యూషకుమారి

సెంట్రల్ జైలును సందర్శించిన ప్రత్యూషకుమారి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రత్యూషకుమారి అండర్ ట్రయిల్ రివ్యూ ఓరియంటేషన్ సెషన్స్‌లో భాగంగా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలును, ప్రత్యేక మహిళా జైలును మంగళవారం సందర్శించారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ నియమించిన పారాలీగల్ వాలంటీర్లు, న్యాయ సహాయ రక్షణ మండలి సభ్యులతో మాట్లాడుతూ ఖైదీలకు అందుతున్న ఉచిత న్యాయసేవలను ప్రతి ఒక్కరూ తెలియజేయాలని, వారి సమస్యలను ఎప్పటికప్పుడు సంస్థ దృష్టికి తీసుకురావాలన్నారు. ఉచిత న్యాయసేవలు పొందడం ఖైదీల హక్కు అని, న్యాయవాదులు లేని వారి కోసం జిల్లా న్యాయ సేవా అథారిటీ ద్వారా ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామని, ప్రతి ఒక్కరూ ఈ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. న్యాయపరమైన సమస్యలుంటే సంస్థకు పారా లీగల్ వాలంటీర్ల ద్వారా కాకుండా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ద్వారా తెలియజేయాలని తెలిపారు. అనాలోచిత పనుల వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, ఏదైనా పని, చెడు సాంగత్యం మరియు అసాంఘిక కార్యకలాపాలు చేసే ముందు మంచి చెడులు ఆలోచించాలని సూచించారు. ఖైదీలందరూ పరివర్తన చెందాలని, ధర్మబద్ధమైన జీవనశైలిని నడిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ రాజకుమార్, డాక్టర్ పి.కోమల, ప్రత్యేక మహిళా జైలు సూపరింటెండెంట్ సిహెచ్.వసంతకుమారి, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు జె.మహేష్, పిఎంజె.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షునిగా రామస్వామి 8లో

8లో **నిడదవోలు నియోజకవర్గంలో సైకిల్ గుర్తు గల్లంతు**

కార్టూ'నిజం'

ఏ పార్టీ కూడా టిక్కెట్ ఇవ్వలేదనేగా... నీ ఎగతాళి..!!!

వాలంటీర్లకు వల

వైసిపి నేతల ఆఫర్, టిడిపి బంపర్ ఆఫర్

ఈ నెల 3న కడియంలో రాజీనామాలు చేస్తున్న వాలంటీర్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రతిపక్ష టిడిపి కూటమి, అధికార వైసిపి 2024 సార్వత్రిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా వాలంటీర్లకు వల విసురుతున్నాయి. అధికార పార్టీ వాలంటీర్లను ఉపయోగించుకుని లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తుందని టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, ఆ రెండు పార్టీ నేతలు బహిరంగంగా విమర్శించిన విషయం విధితమే. అయితే ఈ నెల పింఛన్ల పంపిణీ ప్రక్రియ అనంతరం టిడిపి కూటమి స్వరం మార్చింది. వాలంటీర్లకు తాము వ్యతిరేకం కాదని ప్రకటించింది. తాజాగా మరో అడుగు ముందుకు వేసి ఉగాదినాడు బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. తాము అధికారంలోకొచ్చిన తర్వాత వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని నెలకు రూ.10వేల వేతనం ఇస్తామంటూ టిడిపి అధినేత ప్రకటించడం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. అయితే ఇప్పుడున్న వారిని కొనసాగిస్తారా..? లేక ఆ పార్టీ అనుకూలమైన వారిని నియమించుకుంటారా..? అనే సందేహం వాలంటీర్లలో వ్యక్తమవుతోంది. గతంలో జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి విమర్శల పాలైన విషయం విధితమే. అయితే అధికార వైసిపి కూడా తామేమి తక్కువ కాదన్నట్లుగా వ్యవహరిస్తోంది. వాలంటీర్లకు ఇప్పటికే గృహోపకరణాలు, నగదు నజరానాలు అందజేశారు. అధికార పార్టీ ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపై ప్రత్యేక దృష్టి సారించి కొరఢా ఝులిపించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో అధికార పార్టీ మరో ఎత్తుగడ వేసింది. వాలంటీర్లు స్వచ్ఛంధంగా రాజీనామాలు చేసి పార్టీ ప్రచారంలో పాల్గొనాలని పిలుపునిచ్చింది. దీంతో జిల్లాలోని ఏడు నియోజక వర్గాల్లో గడిచిన వారం రోజుల్లో వందల సంఖ్యలో వాలంటీర్లు రాజీనామాలు చేశారు. తాము అధికారంలోకి రాగానే తిరిగి వలంటీర్లుగా కొనసాగిస్తామంటూ హామీలు ఇస్తున్నారు. ఈ విధంగా ఓ వైపు అధికార వైసిపి, మరోవైపు ప్రతిపక్ష టిడిపి కూటమి వలంటీర్లను పావులుగా వాడుకునేందుకు ఎత్తుగడలు వేస్తూ వారి రాజకీయాలకు బలిచేస్తున్నారనేది సుస్పష్టం.

ప్రభుత్వ విభాగంలో పనిచేస్తే ఎప్పటికైనా భవిష్యత్తు ఉంటుందని ఆశించి కేవలం నెలకు రూ.5వేల వేతనాలకోసం వాలంటీర్లు నాలుగేళ్లుగా సేవలందించారు. తాజాగా వారికి ఉన్న పరిచయాలతో ఓట్లు దండుకోవాలని నేతలు యోచిస్తున్నారు. ఇందుకోసం జిల్లాస్థాయిలో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తాయిలాలు, ప్రలోభాలతో బరితెగిస్తున్నారు. నిడదవోలు, రాజమండ్రి రూరల్ నియోజక వర్గాల్లో వైసిపి నేతలు రాజీనామాలు చేయాలని వంటీర్లపై ఒత్తిడి చేస్తున్నారు. తామే పోస్టులు వేశాం, చెప్పినట్టు రాజీనామా చేయాలంటున్నారు. అయితే వైసిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాకుంటే తమ పరిస్థితి ఏమిటనే మిమాంశ వెంటాడుతోంది.దీంతో ఏమి చేయాలో తోచక, ఎవరితో చెప్పుకోవాలో తెలియక వలంటీర్లు ఆందోళన చెందుతున్నారు. అధికార పార్టీ చెప్పినట్లు చేయాలా? లేక మిన్నకుండి పోవాలా? అని కొందరు మథనపడుతున్నారు. ఇంకొంతమంది మాత్రం రాజీనామా చేసేందుకు ససేమిరా అంటున్నారు. వైసీపీ ప్రభుత్వం తమకేమైనా పార్టీ నిధుల నుంచి వేతనాలు 2లో..

గుబ్బలమ్మను దర్శించుకుంటున్న ఎంపిపి దంపతులు

గుబ్బలమ్మను దర్శించుకున్న ఎంపిపి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరంలో గ్రామ దేవత గుబ్బలమ్మ అమ్మవారిని ఎంపిపి సుంకర శ్రీవల్లి, వీరబాబు దంపతులు, వైసిపి సీనియర్ నాయకులు సుంకర రమణ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో క్షేమంగా జీవించాలని, జగన్ తిరిగి ముఖ్యమంత్రి అవ్వాలని, జగ్గంపేటలో తోట నరసింహం, కాకినాడ ఎంపీగా చలమలశెట్టి సునీల్ విజయం సాధించాలని కోరుకున్నట్టు వారు తెలిపారు. వారివెంట గుడి చైర్మన్ నరాలశెట్టి నరసయ్య, ఎంపిటిసి సభ్యులు తోలేటి రాంప్రసాద్, వైసిపి నాయకులు కొండ్రపు శీను, బి.అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి పసలపూడి భద్రయ్య

ప్రజాశక్తి - పెరవలి

మండలంలో పెరవలి గ్రామానికి చెందిన కుమ్మరి, శాలివాహన సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ పసలపూడి భద్రయ్య(బుజ్జి) ఆ పదవికి, వైసిపికి రాజీనామా చేశారు. ఈ నెల 10న మాజీ ఎంఎల్ఎ బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో ఆయన టిడిపిలోకి చేరనున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కుమ్మరి శాలివాహన సంఘం అధ్యక్షుడిగా బాధ్యత నిర్వహిస్తు సంఘ పటిష్టతకు, పురోభివద్ధికి ఎనలేని కృషి చేశారు. ప్రస్తుతం మారుతున్న సమీకరణల్లో భాగంగా టిడిపిలోకి చేరుతున్నారు.

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చాగల్లు

అపరిచితులపట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ పి.నాగరాజు ప్రజలకు సూచించారు. చాగల్లు మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్లు తక్కువ రేటుకి విక్రయిస్తే కొనడం వంటివి చేయకూడదన్నారు. ఇటీవల కాలంలో సెల్ ఫోన్ చోరీలు పెరుగుతన్నాయని,అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. దృష్టిని మరల్చి చోరీకి పాల్పడతారన్నారు. సెల్‌పోన్ పోయినా, చోరీకి గురైనా వెంటనే మొబైల్ కొనుగోలు చేసిన రసీదు, ఆధార్ నకలుతో పోలీస్‌స్టేసన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.

ముప్పిడి కుటుంబ సభ్యుల ప్రచారం

ప్రజాశక్తి - తాళ్లపూడి

రానున్న ఎన్నికల్లో కొవ్వూరు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావును గెలిపించాలని వెంకటేశ్వరరావు సతీమణి సుజాత, కుమారుడు ధరణ్ ప్రజలను కోరారు. వారు అన్నదేవరపేటలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యువగళం జిల్లా నాయకులు కాకర్ల సత్యేంద్ర, కవల రోజారాణి, కవల వీరాంజనేయులు, ఐ.అబ్బులు, ఎం.శ్రీరామ్మూర్తి, ఎం.గంగరాజు తదితరులు ఉన్నారు.

గూడ్స్ షెడ్ కార్మికుల మద్దతు కోరిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - బిక్కవోలు రూరల్

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఓటువేసి గెలిపించాలని అనపర్తి ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గూడ్స్‌షెడ్ కార్మికులను కోరారు. ఆర్ఎస్‌పేట గ్రామంలో రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ షెడ్ కార్మికులను ఆయన మంగళవారం కలిసి ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమ పథకాలపై ఆయన ఆరా తీశారు. ఈ పథకాలపట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు జంగా మురళీకృష్ణారెడ్డి, దుర్గారావు, గోపి, పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఉగాది సంబరాలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్ల ప్రజలకు ఉగాది సంబరాలను మంగళవారం ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే అన్ని దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగాది పచ్చళ్లను పంచుకుంటూ, పంచాంగ శ్రవణాలు నిర్వహించారు. పలుచోట్ల సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించారు. **రాజమహేంద్రవరం రూరల్** కలెక్టరేట్‌లోని విడిది కార్యాలయంలో ఉగాది పురస్కారాలు-2024 వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడారు. ప్రతి ఏడాదీ ఉగాది రోజున వేద, ఆగమన పండితులను సత్కరిస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో పూర్తి స్థాయిలో విజయవంతంగా ఎన్నికల నిర్వహణలో అందరం సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఐదుగురు పండితులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ అధికారి వి.సోమరాజు, వివిధ ఆలయాల ఇఒలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయంలో ఉగాది వేడుకలు

రాజమండ్రి ఎంపీ కార్యాలయంలో ఉగాది వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఎంపీ భరత్, మోనా దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పేర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా మనస్ఫూర్తిగా ప్రార్థించినట్టు తెలిపారు. ఎన్నికల్లో జగన్ అఖండ విజయం సాధించి మరోసారి సీఎంగా గెలవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.

వివిధ రంగాల్లో సేవలందించిన వారిని సత్కరిస్తున్న గిరిజాల దంపతులు

జగనన్నను గెలిచేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ భరత్ తల్లిదండ్రులు మార్గాని నాగేశ్వరరావు, తులసి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

కడియం హైస్కూల్ గ్రౌండ్‌లో గిరజాల కృష్ణారావు కళావేదికపై బాధ్యత సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలను నిర్వహించారు. బాధ్యత సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గిరజాల బాబు, తులసి దంపతులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఉగాది పచ్చడి వితరన చేశారు.అనంతరం పంచాంగ శ్రవణం జరిగింది. ఈ సందర్భంగా గిరజాల బాబు మాట్లాడారు. నూతన సంవత్సరం సర్వజనహితం కావాలని ఆకాంక్షించారు. ప్రకృతిని గౌరవిస్తూ తోటి వారికి

పూజలు చేస్తున్న ఎంపి భరత్ దంపతులు

సాయం అందిస్తూ జరిపే ఇలాంటి పండగుల సంస్కృతిని అందరూ కాపాడుకోవాలన్నారు. తన తండ్రి కృష్ణారావు పేరిట సేవలు చేస్తూ గౌరవించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో నిష్ణాతులైన, సమాజానికి సేవలు అందించిన 12 మందికి గిరజాల కృష్ణారావు విశిష్ట సేవా ప్రతిభా పురస్కారాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గిరజాల నాగేశ్వరావు, అద్దంకి రాజాయోనా, జెటి.రామారావు, తిరుమలశెట్టి శ్రీనివాస్, దాసరి శేషగిరి, ఆకుల సుధాకర్, సాపిరెడ్డి కామేష్, తోకల శ్రీను, ఆర్ఎస్ఎన్‌మూర్తి, అడపా సుబ్రహ్మణ్యం, కొత్తూరి బాలాగేశ్వరరావు, సాకా పట్టాభి, దొడ్డా బుజ్జి, జి.వాసు, సర్కార్ భాషా, పున్నమ రాజు వీర్రాజు, బాధ్యతా సేవా సంస్థ సభ్యులు, రైతులు, పాల్గొన్నారు.

ఉండ్రాజవరంలో... నిడదవోలు నియోజకవర్గ జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ పోచమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ

పండితులను సత్కరిస్తున్న కలెక్టర్ మాధవీలత

నియోకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో తనకు గెలుపు అందించాలని, ప్రజలకు సుఖసంతోషాలు ఇవ్వాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గన్నమని వెంకట సుబ్రహ్మణ్యం, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

గోకవరంలో ప్రముఖ వ్యాపారవేత్త, వైసిపి నాయకులు అక్షింతల రాజా స్వగహం వద్ద ఉగాది సందర్భంగా పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఉభయగోదావరి జిల్లాల ఎస్‌సి సెల్ జోనల్ ఇన్‌ఛార్జి గుల్లా ఏడుకొండలు, ఎస్‌సి సెల్ రాష్ట్ర మాజీ కార్యదర్శి వరసాల ప్రసాద్, సమ్మిటి నాని, గోకవరం సిహెచ్‌సి డైరెక్టర్ కర్రి సూరారెడ్డి, అచ్యుతాపురం సర్పంచ్ బత్తుల బలరామకృష్ణ, టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేష్, నియోజకవర్గ సోషల్ మీడియా కో- కన్వీనర్ ఇజ్జిన కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

చాగల్లులో ఉగాది సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవాసంస్థ ఉగాది పచ్చడి పంపిణీ సుబ్రహ్మణ్యస్వామి ప్రాంగణంలో చేపట్టారు. మానవత మండల శాఖ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు జజ్జవరపు వెంకటకష్ణ ప్రసాద్, కొటారు శ్రీనివాసరావు, శ్రీకాకుళపు ఆంజనేయులు పంపిణీ చేశారు.

బిక్కవోలు రూరల్ మండలం బలబద్రపురంలో ముసలమ్మ ఆలయంలో శివపార్వతుల కళ్యాణానికి ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు హాజరయ్యారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ శ్రీ క్రోధనామ సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. అనంతరం అన్న వితరణను ఎంఎల్ఎ దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు నల్లమిల్లి వెంకటరెడ్డి, సబ్బెళ్ల వీరరాఘవరెడ్డి, ద్వారంపూడి వెంకటకృష్ణారెడ్డి, వీరబాబు, కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన వారితో బత్తుల వెంకటలక్ష్మి

పలువురు జనసేనలో చేరిక

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో పలువురు వైసిపి నాయకులు, కార్యతర్తలు కోట రాజా ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్దాంతాలు నచ్చి వారు జనసేనలో చేరినట్లు తెలిపారు. రాజానగరం నియోజకవర్గంలో జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు, నిత్యం ప్రజా క్షేమం కోసం పాటుపడే తత్వం నచ్చి జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, రాజానగరం నియోజకవర్గం యువజన నాయకులు తోట పవన్ కుమార్ ఆధ్వర్యంలో 100 మంది జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మోదుగులమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి గ్రామ దేవత మోదుగులమ్మ ఉత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రతి సంవత్సరం ఉగాది రోజున ఈ తిరునాళ్ల నిర్వహించడం ఆనవాయితీ. దీనిలో భాగంగా మూడు రోజులపాటు ఉత్సవం నిర్వహించి ఆఖరి రోజు గోదావరి కుడిగట్టు పొంగల ఆలయం వద్ద తీర్థం నిర్వహిస్తారు. అలాగే వేగేశ్వరపురం గ్రామదేవత ధనమ్మ ఉత్సవం కూడా ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామలకు చెందిన ప్రజలు హాజరయ్యారు. కాలికా రూపాలు, విచిత్ర వేషదారణలు ఆకట్టుకున్నాయి.

గరగను ఎత్తుకున్న ఎంఎల్ఎ జక్కంపూడి రాజా

సత్తెమ్మతల్లి జాతర ప్రారంభం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని నారాయణ పురం కాలనీ గ్రామ దేవత సత్తమ్మ తల్లి జాతర మంగళవారం ప్రారంభం అయ్యింది. సత్తమ్మ తల్లి 24వ జాతర మహోత్సవం ఐదు రోజులపాటు జరగనుంది. ప్రారంభ కార్యక్రమంలో ఎంఎల్ఎ జక్కంపూడి రాజా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గరగలు, చల్లకుండ, శక్తి వేషం వంటి వివిధ రకాల వేష ధారణలతో ఊరేగింపు జరిగింది. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం పురస్కరించుకుని సత్తెమ్మతల్లి జాతర మహోత్సవాన్ని నిర్వహిస్తున్న ఆలయ కమిటీని జక్కంపూడి రాజా అభినందించారు. దివంగత నేత జక్కంపూడి రామ్మోహన రావు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం చేపట్టడం జరిగిందని, ఆనాటి నుంచి నేటి వరకు ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా జాతరను నిర్వహించడం, తన కుటుంబం విధిగా పాల్గొనడం జరుగుతుందన్నారు. ఈనెల 13వ తేదీన అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా ఆలయం నందు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డ పద్మనాభం, ఆదివిష్ణుమూర్తి, మానే దొరబాబు, కోళ్ల భాస్కరరావు, వడ్రపు వెంకటేశ్వరరావు, రెడ్డి ప్రసాద్, తన్నీరు శేఖర్, మానే ఆదిబాబు పాల్గొన్నారు.

మండుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

లేక ఎండలు భరించలేక దాహార్తి తీరే దిక్కు లేక అగచాట్లు పడుతున్నారు.బయటి మార్కెట్లో పానీయాలు, కూలింగ్ వాటర్ ఖరీదుగా మారడంతో సామాన్యులకు ఆర్థిక భారం తప్పడం లేదు.ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఖజానా లేదా కార్పోరేషన్ సాధారణ నిధుల నుంచి చలివేంద్రాల ఏర్పాటు చేయాలని పలువురు బాటసారులు కోరుతున్నారు. దీనిపై కలెక్టర్ చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

తక్షణమే చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలి

మార్చి మొదటి వారంలో చలివేంద్రాల గురించి విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదు. సర్క్యులర్ రావాలి, ఆదేశాలు ఇవ్వాలి, పాలకులు చెప్పాలన్నట్టుగా కార్పోరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ చొరవ తీసుకుని జిల్లా వ్యాప్తంగా ప్రధాన ప్రాంతాల్లో చలివేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

- దూశర్లపూడి రమణ రాజు, పౌర సంక్షేమ సంఘం కన్వీనర్

వాలంటీర్లకు వల

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చిందా? ఆ పార్టీ కోసం తమ భవిష్యత్తును చేసుకోవాల్సిన అవసరం ఏమిటని మరికొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ నేతలు చెప్పిందల్లా చేస్తే.. ఎటువంటి కష్టాలు ఎదురవుతాయోనని మరికొందరు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. జిల్లాలోని అనేక మంది వలంటీర్లు తాజా పరిస్థితుల నేపథ్యంలో డైలమాలో ఉన్నారు.

యథేచ్ఛగా అక్రమ లే ఔట్లు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

యథేచ్ఛగా అక్రమ లే ఔట్లు వెలుస్తున్నా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయానికి కూత వేటు దూరంలో నగర పంచాయతీలోని రాజు పాలెం వార్డు సచివాలయం పరిధిలో కాశి వాని తూము సెంటర్ బై పాస్ రోడ్ ను అనుకుని గత వారం, పది రోజులుగా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మారుస్తున్నా సంబంధిత రెవెన్యూ అధికారులు అటువైపు కనీసం కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది. నిబంధనల ప్రకారం వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్పు చేయాలంటే రెవెన్యూ అధికారుల ఆమోదం తప్పని సరి. కానీ రియల్టర్లు ఈ నిబంధనలు ఎక్కడా పాటించకపోవడం మామూళ్ల మత్తులో పడి రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో అక్రమ లే ఔటు విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. ఇప్పటికైనా రెవెన్యూ మరియు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పందించి అక్రమ లే అవుట్ దారులపై చట్ట పరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని మెరుగు పరిచే చర్యలు చేపడితే శ్రేయస్కరం అని పలువురు విజ్ఞప్తిచేస్తున్నారు.

అధికారుల వివరణ

ఈ అక్రమ లే అవుట్ నిర్మాణం పై స్థానిక రాజుపాలెం రెవెన్యూ అధికారిని డి.కమలను వివరణ కోరగా సర్వే నంబర్ చెప్పేందుకు సుముఖత చూపలేదు. అలాగే రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి.శ్రీనివాస్‌ను వివరణ కోరగా సర్వే నంబర్ వేరే సచివాలయం పరిధిలో ఉందని నిర్లక్ష్య పూరితంగా సమాధానమిచ్చారు.

ముమ్మిడివరం పట్టణంలో ఏర్పాటు చేస్తున్న అక్రమ లే ఔట్

గ్రామాల్లో తరిగిపోతున్న వృక్ష సంపద

పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు విలవిల్లాడుతున్న పల్లెలు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గ్రామీణ ప్రాంతాలలో నానాటికి వృక్ష సంపద తరిగి పోవడం అధిక ఉష్ణానికి ప్రధాన కారణంగా నిలిచింది. 20 ఏళ్ల క్రితం గ్రామీణ ప్రాంతాలలో ఎనలేని వృక్ష సంపద ఉండేది. ఈ కారణంగావాతావరణ సమతుల్యంగా ఉండేది. మండలంలోని బొబ్బర్లంక నుండి అమలాపురం వరకు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి రోడ్డు రెండు వైపులా పంట కాలువలు, పచ్చని చెట్లతో ఆహ్లాదంగా ఉండేవి. రోడ్డు అభివృద్ధి పేరుతో వక్షాలను నరికేస్తున్నారు దీంతో కొద్దిపాటి ఎండకి ఈ రోడ్లో ప్రయాణం చేయాలంటేనే ఇబ్బందులు తప్పడం లేదు. అయితే కొందరు కాసులు కక్కుర్తి పడి చెట్లను నరికివేసి ఇటుక బట్టీలకు తరలిస్తూ రూలక్షలు ఆర్జిస్తున్నారు .

వృక్షాల సంఖ్య తగ్గడంతో..

పచ్చదనంతో ఎప్పుడూ చల్లగా ఉండేది. గ్రామాలు. అయితే గత పదేళ్ళుగా ఆ పరిస్థితి తారు మారింది. దీంతో రోజురోజుకి పెరుగుతున్న భానుడు ప్రతాపానికి ప్రజలు విలవిలలాడుతున్నారు. కాలుష్యాన్ని నివారించే వృక్షాలు సంఖ్య గణనీయంగా తగ్గడంతో ఎండ వేడి నేరుగా ఉపరితలపై పడి ఎండమావులు ఏర్పడుతున్నాయి. మొక్కలు నాటండి వాతావరణ సమతుల్యాన్ని కాపాడండి అంటూ చేస్తున్న నినాదాలు ఆచరణకు నోచుకోకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు మనకు దగ్గరలో ఉన్న అడవులు విస్తీర్ణం బాగా తగ్గిపోవడంతో ఉద్యానవన అటవీ సంరక్షణ అధికారులు నిర్లక్ష్యం వలన కొందరు అటవీ శాఖ అధికారులు ధన దాహానికి అడవులు తరిగిపోవడంతో రోజుకి ఉష్ణోగ్రత పెరిగిపోతుంది.

రెండు దశాబ్దాల క్రితం

రెండు దశాబ్దాల క్రితం గ్రామీణ ప్రాంతాలలో పూరి గుడిసెలు, పెంకుటిల్లు, మట్టి రోడ్లు, గ్రామాలంత పచ్చని చెట్లతో మరియు కొబ్బరి మొక్కలతో ఉండేవి. కానీ నేడు ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు, ఆర్‌సి సి బిల్డింగులతో ఉండడంతోపాటు చెట్లను నరికి వేయడంతో భానుడు ప్రతాపానికి భూమి విలవిలలాడుతోంది.

మెర్లపాలెం చెట్లను నరికి వేస్తున్న దుండగులు

శాఖల మధ్య సమన్వయ లోపం

పచ్చదనం పెంపొందించి భూతాపాన్ని తగ్గించేందుకు ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతుంటే విద్యుత్ తీగలకు అడ్డువస్తున్నాయంటూ నెపంతో ట్రాన్స్‌కో అధికారులు చెట్లను తొలగిస్తున్నారు. ప్రతి సంవత్సరం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం అధికారి యంత్రాంగం నిర్వహిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో ఎక్కడా కూడా గ్రామీణ ప్రాంతాలలో చెట్లు కనబడవు వేసవి వచ్చిందంటే చాలు గ్రామీణ ప్రాంతాలు ఎడారులను తలపిస్తున్నాయి

పలుచోట్ల మజ్జిగ చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి-యంత్రాంగం

వేసవిలో పెరిగిన ఎండల తీవ్రత దృష్ట్యా జిల్లాలో పలుచోట్ల మంగళవారం మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటుచేశారు.

రామచంద్రపురం ఉగాది పండుగను పురస్కరించుకొని ద్రాక్షారామం భీమేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం వద్ద భక్తులకు మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఆలయ ఇఒ. పి.తారకేశ్వరరావు చేతుల మీదుగా దీనిని ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చే భక్తులు వేసవికాలం కావడంతో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అదేవిధంగా ఉగాదిని పురస్కరించుకొని ఆలయంలో పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. దీంతోపాటుగా ఉచిత హెూమియో వైద్య శిబిరాన్ని కూడా మంగళవారం ఏర్పాటు చేసి నట్లు ఆయన వివరించారు. ద్రాక్షారామంలో సూర్య చంద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రం ను పట్టణ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మాగాపు అమ్మిరాజు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిని దృష్టిలో ఉంచుకుని ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రయాణికులకు దాహార్తి ని తీరుస్తుందని దీనిని ఏర్పాటు చేసిన వారందరికీ అభినందనలు అనంతరం ఉగాది పచ్చడి, మజ్జిగ పంపిణీ చేవట్టారు, కార్యక్రమంలో యూనియన్ సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. **మండపేట** పట్టణానికి చెందిన అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇమ్మిడిశెట్టి నాగభూషణం ఆధ్వర్యంలో స్థానిక రథంగుడి వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు కాళ్లకూరి గొల్లబాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా గొల్లబాబు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగభూషణం చేస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. అమ్మ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంపన శ్రీనివాస్, టేకిముడి శ్రీనివాస్, చెన్నా సుబ్రహ్మణ్యం గుప్తా, మోగంటి కుమార్, కురసాల సత్యనారాయణ, ఓదూరి మహేష్, నాశం కిట్టు, పసలపూడి ప్రకాష్ గుప్తా, కత్తుల హరీష్, వానరాశి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మండపేటలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభిస్తున్న గొల్లబాబు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న భీమేశ్వరస్వామిఆలయఇఒ తారకేశ్వరరావు

ద్రాక్షారామ సెంటర్లో ఏర్పాటుచేసిన చలివేంద్రం

సారా స్వాధీనం.. బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

రవాణకు సిద్ధంగా ఉన్న నాటు సారాను స్వాధీనం చేసుకుని, నాటుసారా తయారీకి ఉంచిన బెల్లపు ఊటను మంగళవారం పోలీసులు ధ్వంసం చేశారు. వివరాలు ఇవి.. రావులపాలెం సిఐ రామ్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐ యస్.శ్రీనివాసు తన సిబ్బంది వద్దిపర్రు గ్రామ శివారు గౌతమి గోదావరి నది ఇసుక తిన్నెల్లో నాటు సారా తయారు చేయడానికి సిద్ధంగా ఉంచిన సుమారు 200 లీటర్ల పులిసిన బెల్లం ఊటను ధ్వంసం చేశారు. అలాగే రవాణా చేసేందుకు సిద్ధంగా ఉంచిన 40 లీటర్ల నాటు సారాను పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఈ దాడుల్లో వద్దిపర్రు గ్రామానికి చెందిన మట్ట నాగేశ్వరరావు అదుపులో తీసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని, నిందితుడిని కొత్తపేట కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ శ్రీనివాసు తెలిపారు

పాతకోట జాతరలో ఘర్షణ

ఇద్దరు యువకులకు గాయాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని పాతకోటలో కోటమ్మ అమ్మవారి జాతర సందర్భంగా సోమవారం రాత్రి ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణలో రెండు వర్గాలకు చెందిన ఇద్దరు యువకులు గాలి దుర్గారావు, గంగుమల్ల వీరాజుకు గాయాలయ్యాయి. వారిని రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి తరలించారు. ముందస్తు జాగ్రత్తగా గ్రామంలో పోలీసు పికెట్ ఏర్పాటు చేశారు.దీనిపై కె. గంగవరం ఎస్ఐ జానీబాషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయంలో యాత్రికుల రద్దీ

నూకాంబిక దర్శనానికి పోటెత్తిన యాత్రికులు

ప్రజాశక్తి-ఆలమూరు రూరల్

మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారి దర్శనానికి ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం యాత్రికులు పోటెత్తారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో క్యూలైన్లలో భక్తుల తాకిడి అధికంగా ఉండటంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు.ఉగాది వేడుకలలో భాగంగా అమ్మవారి సన్నిధిలో ఆలయ కార్య నిర్వహణాధికారి ఎం.శివరామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. సిఐ రామకుమార్, ఎస్ఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో అణువణువునా పటిష్టమైన భద్రత ఏర్పాటుచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షణ చర్యలు చేపట్టారు. అలాగే నియోజకవర్గ వైసిపి ఎంఎల్ఏ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి, టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాస్, తదితర నాయకులు వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

మామిడికుదురులో 'గొల్లపల్లి' ప్రచారం

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు లో రాజోలు నియోజకవర్గం వై సి పి అభ్యర్థి గొల్లపల్లి సూర్యారావు మంగళవారం ర్యాలీ ప్రచారం నిర్వహించారు ముందుగా గ్రామ దేవత నూకాలమ్మ వారిని దర్శించుకున్నారు పలువురు ప్రముఖులను ఆత్మీయం కలిశారు ఆయన వెంట కటకం సెట్టి ఆదిత్య, సూరి సెట్టి బాబీ, బొలిసెట్టి భగవాన్, కుసుమశ్రీధర్, ఎన్ రామకృష్ణ, వర్రి నేని రాము, పిని సెట్టి నాగబాబు తదితరులు పాలుగున్నారు

ఏడిద కళాశాల్లో అధునాతన సౌకర్యాలు

- దాతల సహకారంతో కళాశాల అభివృద్ధి
- విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి
- కళాశాల్లో చేరాలని అధ్యాపకుల ప్రచారం

ప్రజాశక్తి-మండపేట

ఏడిద జిల్లా పరిషత్ జూనియర్ కళాశాల్లో అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించేందుకు అధ్యాపకులు ఇళ్లబాట పట్టారు. సర్కారు కళాశాల్లో ఉండే సదుపాయాలు, చదువుపై అవగాహన కల్పిస్తున్నారు. మండపేట మండలంలోని ఏడిద జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాల్లో విద్యార్థుల చేరికకు అధ్యాపకులు ముందుగానే గ్రామాల్లో పర్యటిస్తున్నారు. కళాశాలలో విద్యార్థులు చేరేందుకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటించనప్పటికి కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని కృషి చేస్తున్నారు. ఎక్కువ మందిని చేర్పించాలనే సదుద్దేశంతో విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రచారం చేస్తున్నారు. అధ్యాపకులంతా గత కొన్నేళ్లుగా గ్రామాల్లో తిరుగుతూ కళాశాలలో ఉండే సదుపాయాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశా లలో చదువుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరిస్తూ, విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి అంగీకారాన్ని తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఈ కళాశాలలో 50 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు.

దాతల సహకారంతో కళాశాల అభివృద్ధి

విద్యాదాత పోరస్ గ్రూపు సంస్థల అధినేత నామాల పురుషోత్తం ఉదార హృదయంతో బాలికలకు గుణాత్మక విద్యను అందించే దిశగా రూ.2 కోట్లతో కళాశాల భవనం, రూ.20 లక్షలతో ఎంపిసి, బైపిసి గ్రూపులకు అవసరం అయిన లాబ్‌లను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా సాంస్కృతిక కళాపోషణకు రూ.18 లక్షలతో కళావేదిక నిర్మించారు. ప్రతి సంవత్సరం కళాశాల ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినికి రూ.5 లక్షల నగదు బహుమతిని ప్రకటించి విద్యార్థినిల ఉన్నత చదువులకు పురుషోత్తం కృషి చేస్తున్నారు.

దాత సహకారంతో నిర్మించిన కళాశాల భవనం

దాత సహకారంతో రూపుదిదుకున్న కళా వేదిక

ల్యాబ్‌లో పరీక్షలు చేస్తున్న విద్యార్థినిలు

కళాశాల ప్రత్యేకతలు

1. అనుభవం గల అధ్యాపకుల బృందం, 2.వ్యక్తిగత శ్రద్ధతో విద్యాభోదన, 3. విశాలమైన తరగతి గదులు, 4. క్షేత్ర పర్యటనలు, 5.ఎంసెట్‌కు ప్రత్యేక తర్ఫీదు, 6. కంప్యూటర్ విద్యాభోదన, 7. స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల నిర్వహణ, 8. ఐఎఫ్‌పి స్మార్ట్ టివి.ల ద్వారా ఆధునిక భోదనా విధానం, 9. ఉచిత పాఠ్యపుస్తకాలు, ప్రభుత్వ పథకాల వర్తింపు, 10. విశాలమైన క్రీడా మైదానం - క్రీడల్లో ప్రత్యేక

పార్కులో ఏర్పాటు చేసిన వాటర్ కూలర్

రోటరీ ఆధ్వర్యంలో వాటర్ కూలర్ ఏర్పాటు

ప్రజాశక్తి-మండపేట

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బురగుంటచెరువు పార్కులో వాటర్ కూలర్ మంగళవారం ఏర్పాటు చేశారు. ఉగాది పర్వదినం పురష్కరించుకొని డొక్కాసీతమ్మ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కోన సత్యనారాయణ కు రోటరీక్లబ్ అద్యక్షులు చుండ్రు అగస్తరాజు వాటర్ కూలర్ అందజేశారు. ఈ సందర్భంగా పార్కు వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కోన సత్యనారాయణ మాట్లాడుతూ వేసవిలో ఈ పార్కు వచ్చే వారి కోసం ఉపయోగంగా ఉంటుందని మంచినీటివసతి ఏర్పాటు చేసిన రోటరీ సేవలను అభినందించారు. బురుగుంటచెర్వు వాకింగ్ ట్రాక్‌కు ఉదయం, సాయంత్రం వందలాది మంది చిన్నపిల్లలతో తల్లిదండ్రులు విచ్చేస్తారన్నారు. అక్కడ మంచినీటి వసతి లేకపోవడంతో రోటరీక్లబ్ కార్యదర్శి ఇమ్మిడిశెట్టి నాగభూషణంకు చెప్పగా,రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వాటర్ కూలర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ ఉపాధ్యక్షులు రెడ్డి రవిరాజు, రోటరీక్లబ్ సభ్యులు బొబ్బా రామకష్ణ, కొన గళ్ల విశ్వనాధం, నల్లమిల్లి వెంకటకృష్ణా రెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి, సత్తి సూర్యనారాయణ రెడ్డి వాకర్స్ పాల్గొన్నారు.

అమలాపురం పట్టణంలో ఫ్లాగ్ మార్చ్

సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-అమలాపురం/రామచంద్రపురం

సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా అమలాపురం సబ్ డివిజన్ అమలాపురం తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగళవారం కామనగరువు గ్రామంలో విత్తనాలవారి కాలువ గట్టు, ప్రతాప్ నగర్, రమణయ్య కాలనీ మెండివారిపేట లలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, సమస్యాత్మక గ్రామాలలో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల విషయమై ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకొనుటకు ప్రజలకు భరోసా కల్పించి అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. రామచంద్రాపురం డివిజన్ లో పామర్రు పోలీస్ స్టేషన్ పరిధిలోని పాతకోట గ్రామంలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, సమస్యాత్మక గ్రామాలలో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.

పాతకోట గ్రామంలో..

రామచంద్రపురం కె.గంగవరం మండలం పాతకోట గ్రామంలో మంగళవారం సాయంత్రం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఇక్కడ గల కోటమ్మ తల్లి గుడి వద్ద ప్రజలతో ఓటర్ల అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రామచంద్రపురం డిఎస్‌పి రామకృష్ణ, సిఐ పి.దొర రాజు, ద్రాక్షారామ ఎస్ఐ సురేంద్ర, కె.గంగవరం ఎస్ఐ జానీ బాషా ఓటర్లకు ఓటు యొక్క ఆవశ్యకత వివరించారు. అందరూ నిర్భయంగా, స్వేచ్ఛగా, తమ ఓటు హక్కునువినియోగించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరం గ్రామం దేవుడు తాళ్ల కాలనీలో అగ్ని ప్రమాదం జరిగి తాటాకిల్లు దగ్ధమైంది. దీంతో బాధిత కుటుంబం కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారు. బాధిత కుటుంబానికి వైసిపి నాయకులు 50 కేజీల బియ్యాన్ని, రూ.5వేలు ఆర్థిక సహకారం మంగళవారం అందించి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి కార్యదర్శి దూలం వెంకన్న బాబు, మండల ఆర్‌బికె ఛైర్మన్ అన్నదేవుల చంద్రరావు, సొసైటీ ఛైర్మన్ ముక్కపాటి శ్రీనివాస్, నాయకులు అల్లంపల్లి కిశోర్, తుపాకుల ప్రసన్నకుమార్, కూసు అబ్బు, కూసు దొరజీ, బందెల సాయిరామ్, పురంశెట్టి శ్రీనివాస్, చంద్రమళ్ళ ఏసయ్య, చంద్రమళ్ళ లాజర్ తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేస్తున్న వైసిపి నాయకులు

బిఎస్‌పి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

బహుజన్ సమాజ్ పార్టీ(బిఎస్‌పి) అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పొలమూరి మోహన్ బాబు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి యాళ్ల దొరబాబుతో కలిసి ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి బిఎస్‌పి సిద్ధాంతాలను వివరించి కరపత్రాలను పంపిణీ చేసి ఓట్లు అభ్యర్థించారు. వారి వెంట బిఎసపి నియోజకవర్గ ఇన్చార్జ్ కోలా త్రిమూర్తులు నియోజకవర్గ కన్వీనర్ నాగారపు ఏడుకొండలు నాయకులు మడికి రామకష్ణ, దారా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న బి ఎస్ పి అభ్యర్థి

ఎండిపోతున్న పంచాయతీ చెరువు

ఆదాయం కోల్పోతున్న మెర్నిపాడు పంచాయతీ

ప్రజాశక్తి-మండపేట

పచ్చని చెట్లు, అందమైన పూలతోటలు పచ్చదనం పరిశుభ్రతతో ఎంతో ఆహ్లాదకరంగా ఉండే మండపేట మండలానికి శివారు ఉన్న పంచాయతీలలో ఒకటైన మెర్నిపాడు అతి చిన్న గ్రామం. ఒకప్పుడు వెలగతోడు గ్రామంలోని ఒక వార్డుగా ఉన్న ఈ గ్రామం 1981 సంవత్సరంలో పంచాయతీగా ఏర్పడింది. ప్రస్తుతం ఈ గ్రామంలో 312 కుటుంబాలలో 859 మంది ప్రజలు నివస్తున్నారు. ఎనిమిది వార్డులలో 678 మంది ఓటర్లు ఉన్న గ్రామం. అయితే ఈ గ్రామానికి ఏకైక ఆదాయ వనరు చెరువు. ఈ చెరువులో మత్యకారులు చేపల పెంపకం ద్వారా పంచాయితీకి సుమారుగా ఏడాదికి రూ.35000 వరకు ఆదాయం వస్తోంది. దీంతో పంచాయతీ సిబ్బందికి వేతనాలు, గ్రామానికి కావాల్సిన ఇతర ఖర్చులు చేస్తుంటారు. అయితే ఈ చెరువు నీరు లేక ఎండిపోవడంతో పంచాయతీ ఆదాయం కోల్పోతుంది.

మండల సమావేశాల్లో మొరపెట్టుకున్నా ఫలితం లేదు

చెరువు ఎండిపో తున్న నేపథ్యంలో పంచాయతీ ఆదాయం కోల్పోతుందని మం డల సమావేశాల్లో అనేకమార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయంది. చివరకు చేసిది ఏమీలేక ధవలేశ్వరం ఇరిగేషన్ అధికారు లకు వినతి పత్రాలు అందించాము.

-గారపాటి సౌజన్య, సర్పంచ్, మెర్నిపాడు

నీరు లేకపోవడంతో.

సచివాలయం సమీపంలోనే ఉన్న ఈ చెరువు సుమారు 60 సెంట్లలలో విస్తరించి ఉంది. ప్రధానంగా ఈ గ్రామానికి ధవలేశ్వరం ప్రధాన కాలువ జేగురుపాడు వద్ద నుంచి ఉన్న పిల్లకాలువ ద్వారా నీరు వచ్చేది. ఆనీటినే చెరువుకు మళ్ళించుకునేవారు. అయితే కాల క్రమేణ ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో కాలువ ఆక్రమణలకు గురికావడంతో కాలువ నుంచి నీరు రావడం ఆగిపోయింది. కాలువ ఆక్రమణలకు గురైందని గ్రామానికి కాలువ నీరు రావడంలేదని మండల పరిషత్ సమావేశాల్లో పలుమార్లు గ్రామ సర్పంచ్ గారపాటి సౌజన్య అడిగినప్పటికి ఫలితం లభించలేదు.

మండల సమావేశాలకు ఇరిగేషన్ అధికారులు కాకుండా క్రింది స్థాయి సిబ్బంది హాజరుగుతుండటం వారి సమస్యను ఉన్నతాధికారులకు వివరించకపోవడం తదితర కారణాల నేపథ్యంలో సమస్య పరిష్కారం కాలేదని సర్పంచ్ చెబుతున్నారు. దీంతో ధవలేశ్వరం ఇరిగేషన్ అధికారులకు కాలువను ఆక్రమణల నుంచి తొలగించి కాలువ నీరు అందేలా చూడాలని కోరారు.

నీరు లేకఎండిపోయిన మెర్నిపాడు చెరువు

సమస్యను పరిష్కరిస్తాం

ఈ విషయంపై మండల అభివృద్ధి అధికారి కె.శ్రీదేవి, ఇరిగేషన్ ఎఇ అజీజ్‌లను వేరువేరుగా ఫోన్‌లో వివరణకోరగా ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఆక్రమణదారులకు నోటీసులు అందించి గ్రామానికి నీరు అందించే ఏర్పాటు చేస్తామని అజీజ్ అన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్, ఎస్‌పిలతోపాటు, వివిధ రాజకీయ పార్టీలు, సంస్థల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. **కాకినాడ** జిల్లా ప్రజలందరి జీవితాల్లో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలని కలెక్టర్ జె.నివాస్ ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక సూర్యకళా మందిరంలో జిల్లా సాంస్కృతిక మండలి, సమాచార, పౌర సంబంధాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో కలెక్టర్ జె.నివాస్, ఎస్‌పి ఎస్.సతీష్‌కుమార్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. పసుపులేటి వెంకటరమణ బృందం మంగళనాద స్వర నాదం అనంతరం వేద పండితులు కప్పగంతుల చంద్రశేఖరశాస్త్రి, బులుసు అయ్యప్పశాస్త్రి, కందాళం సూర్యనారాయణశాస్త్రి, కొండూరి ఆంజనేయశాస్త్రి వేద గానం చేసి అతిథులకు ఆశీర్వచనం పలికారు. తదుపరి వక్కలంక రామకృష్ణమ్మ సిద్ధాంతి సాంప్రదాయ పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించి కొత్త సంవత్సరంలో ఉండబోయే దేశ కాలమాన పరిస్థితులు, నవ నాయక, కందాక ఫలాలు, వర్షాలు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, పరిపాలన తదితర రంగాలో ప్రగతి, రాశి ఫలాలపై వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జె.నివాస్ మాట్లాడుతూ తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, తొలి పండగ ఉగాది అని శ్రీ క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరూ హాయిగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పిల్లలు బాగా చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. సాగు, తాగునీటికి ఇబ్బంది లేకుండా ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించారు. ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. తెలుగు ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబం ఉగాది పండగ అని అన్నారు. కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

అలరించిన సాంప్రదాయ, సాంస్కృతిక కార్యక్రమాలు

ఉగాది వేడుకల్లో గీతం స్కూల్ పాఠశాల విద్యార్థిని ఎం.శ్రీకరణి, సెయింట్ పిఎస్‌ఎంసి గర్ల్స్ హైస్కూల్ విద్యార్థినులు ఎం.నీహారిక, ఎం.నిరుపమ చేసిన శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి. కొర్నప్రోలు గౌరినాయుడు ఆధ్వర్యంలో కవులు మార్ని జానకిరామ చౌదరి, అద్దేపల్లి జ్యోతి, కొత్త అప్పారావు, దొండపాటి నాగ జ్యోతి, పిఎస్‌ఎస్.ఇందిర, మాకినీడి సూర్యభాస్కర్, ర్యాలి ప్రసాద్ నిర్వహించిన వసంత కవితాగానం ప్రేక్షకులను అలరించింది. అలాగే తలారి ఆనంద్, అజయ్ బృందం సంగీత విభావరి ఆకట్టుకుంది.

వేద పండితులు, కవులకు సత్కారం

ఉగాది వేడుకల్లో భాగంగా జిల్లా సాంస్కృతిక మండలి, దేవాదాయ శాఖల ఆధ్వర్యంలో వేద, పంచాంగ పండితులు, అర్చక స్వాములు, కవులు, కళాకారులను కలెక్టర్, ఎస్‌పి చేతులు మీదుగా సత్కరించి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక, కళా రంగాలకు వారందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ జె.వెంకటరావు, జిల్లా దేవాదాయ అధికారి పి.నారాయణమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె.నరసింహనాయక్, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, సమాచార, పౌర సంబంధాల శాఖ డిడి డి.నాగార్జున, ఆర్‌డిఒ ఇట్ల కిషోర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్‌రావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ సి.బాబూరావు, పౌర సరఫరాల శాఖ డిఎం బాల సరస్వతి, జడ్‌పి డిప్యూటీ సిఇఒ జి.రాంగోపాల్, డిప్యూటీ డిఇఒ ఆర్‌జె.డేనియల్‌రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పీతల అచ్యుత రామారావు ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఉగాది పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ జ్యోతిష్యులు సాయి సుబ్బారావు పంచాంగ పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గునుపే శోభన్‌బాబు, ట్రెజరర్ కోనేటి శ్రీనివాసరావు, అడ్వైజరీ కమిటీ వీధి గోపినాథ్, సికోటి త్రిమూర్తులు, జాయింట్ సెక్రెటరీ పుర్రె త్రినాథ్, మోర్ల బాలకుమార్ పాల్గొన్నారు. **కాకినాడ రూరల్** మండలంలోని ఎపిఐఐసి కాలనీలోని అడబాల ట్రస్ట్ కార్యాలయంలో ఉగాది పండుగను పురస్కరించుకుని పంచాంగ శ్రవణం జరిగింది. ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వేదుల శ్రీరామ శర్మ మాట్లాడుతూ ప్రతి ఏటా చైత్ర శుద్ధ పాడ్యమి నాడు ఉగాది పండుగను జరుపుకుంటామని అన్నారు. నేటి నుంచి కొత్త సంవత్సర తిథులతో పంచాంగం ప్రారంభమవుతుందని అన్నారు. ఆధ్యాత్మికవేత్త గల్లా సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీనగేష్, రాజా, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు పాల్గొన్నారు. అలాగే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని పలువురి వృద్ధులకు నూతన వస్త్రాలు, పులిహార పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సైనిక ఉద్యోగి ఎస్.నగేష్ మాట్లాడుతూ పండుగలు మన జీవన స్రవంతిలో భాగమై మన సంస్కృతి వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. **సామర్లకోట** ఉగాది వేడుకలు పురస్కరించుకుని పలు ఆలయాల్లో జోరుగా పంచాంగ శ్రవణాలు నిర్వహించారు. మాండవ్య నారాయణ స్వామి ఆలయంలో మండల రైతు సంఘం ఆధ్వర్యంలో తాడా హనుమాన్ శాస్త్రి పంచాంగ శ్రవణం చేపట్టారు. అలాగే స్థానిక గ్రామ దేవత నూకాలమ్మ ఆలయంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. అలాగే స్థానిక బళ్ల మార్కెట్లో కనకమహాలక్ష్మి ఆలయంలో పంచాంగ శ్రవణం చేపట్టారు. పెద్దాపురం రోడ్‌లోని స్వయంవరం పార్వతి దేవి ఆలయంలో వసంత నవరాత్రి పూజలు పతంజలి ఆధ్వర్యంలో అర్చకులు ఘనంగా ప్రారంభించారు. **అన్నవరం** రత్న గిరిపై దేవస్థానం అధికారులు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఇఒ కె.రామచంద్రమోహన్, చైర్మన్ రోహిత్ పురోహితుల సమక్షంలో ఉగాది నామ పంచాంగ శ్రవణాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వివిధ ప్రదేశాల వద్ద ఏర్పాటు చేసిన పలు రకాల పుష్పాలతో అలంకరణలు, కోలాటాలు, భరతనాట్యం నూపరలను ఆకట్టుకున్నాయి. **గండేపల్లి** మండలంలోని పలు గ్రామాల్లో ఉగాది పండుగను ఆనంద ఉత్సవాల్లో నిర్వహించుకున్నారు. మండల కేంద్రమైన గండేపల్లి మరిడమ్మ తల్లి ఆలయం వద్ద పంచాంగ శ్రవణం గ్రామ పురోహితుడు సత్తిబాబు చేశారు. అదేవిధంగా మల్లేపల్లి గ్రామంలో ప్రతి మంగళవారం జాతీయ రహదారి పక్కనే ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన రావిపాటి బాబూరావు, మాణిక్యం దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** మండలం కేశవపురం గ్రామంలోని కేశవ స్వామి ఆలయంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేద పండితులు కందికొండ బాబి పంచాంగ పఠనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు పి.ఎస్‌ఆర్‌వి.శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే పాత కోరంగి శివాలయం, తాళ్లరేవు వెంకటేశ్వర స్వామి ఆలయం, పటవల తలుపులమ్మ ఆలయం వద్ద ఉగాది ఉత్సవాలు నిర్వహించారు. ఆ కార్యక్రమాల్లో ప్రజలకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక స్వామి, తల్లెస్వామిలతోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. **పెద్దాపురం** ఉగాది సందర్భంగా మంగళవారం తెలుగు సంవత్సరాది వేడుకలు పెద్దాపురంలో ఘనంగా నిర్వహించారు. మరిడమ్మ ఆలయంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామమోహనరావు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో ఆర్‌డిఒ జె.సీతారామారావు, మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి తెలుగు సంస్కృతిలో ఉగాది ప్రాముఖ్యతను వివరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జ్ ఎంపిడిఒ సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. పెద్దాపురం మండలం పులిమేరులోని శాంతి వర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు ఆధ్వర్యంలో విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఉగాది వేడుకల్లో మాట్లాడుతున్న కలెక్టర్ నివాస్, చిత్రంలో ఎస్‌పి సతీష్‌కుమార్, ఇతర అధికారులు

అన్నవరంలో పంచాంగ శ్రవణం చేస్తున్న వేదపండితులు

ఉత్సవంలో పంచాంగ శ్రవణం నిర్వహిస్తున్న పండితుడు

వసంత నవరాత్రి ఉత్సవం ప్రారంభం

ప్రజాశక్తి - సామర్లకోట

ఈ నెల 19వ తేదీ వరకు భీమేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న వసంత నవరాత్రి మహోత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ నంది మండపంలో తొలుత విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం తదితర పూజలు అనంతరం ఆలయ అభిషేక్ పండిట్ వేమూరి సోమేశ్వర శర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆలయ ఇఒ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో అర్చకులు చెరకూరి రాంబాబుశర్మ, సన్నిధిరాజు వెంకన్నశర్మ, సత్యనారాయణమూర్తి, వినయ్ శర్మ విశేష పూజలు చేశారు. ఈ పూజలో తహశీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జె.రామారావు, పారిశ్రామిక వేత్త బిక్కిన పరమేశ్వర సాయిసత్యనారాయణ దంపతులు, బిక్కిన రాజశేఖర్ దంపతులు, మానవహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న కొండబాబు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని 31, 34 డివిజన్లకు చెందిన పలువురు నాయకులు టిడిపిలో చేరారు. మంగళవారం టిడిపి అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి వనమాడి కొండబాబు స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జీరి రాజశేఖర్ రెడ్డి తన అనుచరులతో కలిసి టిడిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో సుబ్బు మల్లి, కాలపురెడ్డి బాలాజీ, జీరి కుమార్, పొంగా తాడి, తోటకూర ఎర్ర అబ్బాయి పాల్గొన్నారు.

పౌర సౌకర్యాల పట్ల నిర్లక్ష్యం తగదు

ప్రజాశక్తి - కాకినాడ

సార్వత్రిక ఎన్నికల విధి నిర్వహణ పేరుతో కాకినాడ నగర పాలక సంస్థ అధికారులు పౌర సౌకర్యాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు. అపారిశుధ్యం, పూడికల తొలగింపు, తరలింపు లేకపోవడం వలన చివరకు స్మశానంలో కూడా దోమల బెడద తీవ్రతరం అయ్యిందన్నారు. వెలగని వీధి దీపాలు గురించి పట్టించుకోవడం లేదన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి శ్రద్ధ చూపడం లేదన్నారు. ఆస్తి పన్నుల వసూళ్ల మినహా 2024-25 బడ్జెట్ అంచనాలు ఏమిటో తెలియపర్చని తీరు వలన కార్పోరేషన్ ఆర్థిక పరిస్థితిపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయన్నారు.

పెద్దాపురంలో మజ్జిగ చలివేంద్రం

చలివేంద్రంలో మజ్జిగను స్వీకరిస్తున్న బాటసారులు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మెయిన్ రోడ్డులోని వినాయకుని గుడి సెంటర్లో మంగళవారం స్థానిక భువనేశ్వరి పీఠం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గోపి శర్మ సిద్ధాంతి మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఈ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. భువనేశ్వరి పీఠం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఘనంగా శ్రీహర్ష పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి - రౌతులపూడి

మండల కేంద్రమైన రౌతులపూడిలోని శ్రీహర్ష ఇంగ్లీష్ మీడియం పాఠశాల వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. వార్షికోత్సవ వేడుకల్లో సందర్భంగా విద్యార్థులతో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల యాజమాన్యం ప్రతినిధులు కొర్నప్రోలు బుజ్జిబాబు. కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే..

ప్రజాశక్తి- సామర్లకోట

రాష్ట్రంలో మహిళల సంక్షేమం అభ్యున్నతి ఒక కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం స్థానిక చిన్నవీధిలో సానిపిని సంధ్యారాణి ఆధ్వర్యంలో పలువురు మహిళలు టిడిపి లో చేరారు. వీరికి చినరాజప్ప జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ తుమ్మల బాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సదర్భంగా రాజప్ప మాట్లాడుతూ అన్ని వర్గాలను ఘోరంగా మోసగించి ప్రజలపై మోయ లేని భారాలు మోపిన జగన్ రానున్న ఎన్నికల్లో ఇంటికి పంపించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, రైతు సంఘం నాయకులు కంటే జగదీష్ మోహన్‌బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి వెంకట అప్పారావుచౌదరి, కౌన్సిలర్ బి.వాసు, ఎస్.గోపి, బి.రామలక్ష్మి పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారితో మంత్రి దాడిశెట్టి రాజా

వైసిపిలో పలువురి చేరిక

ప్రజాశక్తి - కోటనందూరు, పెద్దాపురం

తుని, తొండంగి మండలాలకు చెందిన పలువురు వైసిపిలో చేరారు. మంగళవారం తుని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గాది వరహాలు బాబు, తదితరులకు మంత్రి దాడిశెట్టి రాజా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వరహాల బాబు మాట్లాడుతూ టిడిపిలో గౌరవం లేకపోవడం వల్లే వైసిపిలో చేరినట్లు తెలిపారు. అలాగే పెద్దాపురం మండలం ఆనూరు గ్రామంలో వైసిపి అభ్యర్థి దవులూరు దొరబాబు సమక్షంలో ఎంపిటిసి చిట్టూరి లోవమణితోపాటు పలువురు వైసిపిలో చేరారు. వీరందరికీ దొరబాబు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, వైస్ ఎంపిపి మిరియాల రాజా, నాయకులు గోపు మురళి, చిట్టూరి వెంకట్రావు, బల్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఎస్‌ఐ మురళీమోహన్

ప్రజల సహకారం అవసరం

ప్రజాశక్తి - పిఠాపురం

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని పట్టణ ఎస్‌ఐ ఆర్.మురళీమోహన్ కోరారు. మంగళవారం స్థానిక అగ్రహారంలోని ఇందిరానగర్, మిరపకాయల వీధిలో కేంద్ర పోలీసు బలగాలు, స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు కేంద్ర పోలీస్ బలగాల భద్రత భరోసాగా ఉంటాయని అన్నారు. ఎన్నికలు ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని, ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని అన్నారు. ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసు వారిదేనన్నారు. నిర్భయంగా ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

ఏర్పాట్లపై మాట్లాడుతున్న చంటిబాబు

నేడు టిడిపి బిసిల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని కిర్లంపూడిలో బుధవారం టిడిపి బిసిల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల అధ్యక్షుడు చదరం చంటిబాబు తెలిపారు. మంగళవారం కిర్లంపూడిలో ఏర్పాటు చేస్తున్న సభకు సంబంధించిన ఏర్పాట్లును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతీ రెండు లేదా మూడు గ్రామాలకు ఒక బిసి ఆత్మీయ కలయిక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశం పరిశీలకుడిగా జాస్తి వసంత్ వస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కుర్ల చిన్నబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, గుడాల రాంబాబు, కె.వెంకటేష్, ఎ.శ్రీమన్నారాయణ పాల్గొన్నారు.

వాలంటీర్లతో ఆటలాడుకుంటున్న వైసిపి

ప్రజాశక్తి - కాకినాడ

ఎన్నికల ప్రచారంలో ఓటర్లతో మాట్లాడుతున్న వనమాడి

తమ స్వార్థ రాజకీయాల కోసం వాలంటీర్ల చేత బలవంతపు రాజీనామాలు చేయించి వారి జీవితాలతో వైసిపి ఆటలాడుకుంటుందని టిడిపి కాకినాడ అర్బన్ నియోజకవర్గ అభ్యర్థి వనమాడి కొండబాబు అన్నారు. మంగళవారం స్థానిక 6వ డివిజన్‌లో కొండబాబు పర్యటించారు. ఐదేళ్ల కాలంగా కాకినాడ నగరంలో వైసిపి సాగిస్తున్న అరాచక పాలనను వివరిస్తూ, టిడిపి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఉగాది పర్వదిన సందర్భంగా టిడిపి అధినేత చంద్రబాబు వాలంటీర్లకు వేతనాల పెంపుపై తీపి కబురు అందించారని తెలిపారు. ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగ యువత ఆంధ్ర రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు లేక, తాను చదివిన చదువుకి తగిన ఉద్యోగం లేక అనేక మంది నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. తక్కువ వేతనమైనా ప్రజలకు సేవ చేయాలన్నా సంకల్పంతో గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాలంటీర్ వ్యవస్థలో ప్రజలకు సేవలందించారని అన్నారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో ఓటమి ఖాయమని భావించిన వైసిపి నాయకులు వాలంటీర్లతో బలవంతంగా రాజీనామాలు చేయిస్తూ వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నారని విమర్శించారు. ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన వాలంటీర్లను వైసిపి కార్యకర్తగా వినియోగించుకునేందుకు సిద్ధపడటం సిగ్గుచేటన్నారు. ఎన్నికల అనంతరం ఏర్పాటు చేసే కూటమి ప్రభుత్వ పాలనలో వాలంటీర్ల సేవలను వినియోగించుకునేందుకే వారి వేతనాన్ని రూ.10 వేలకు పెంపుదల చేసేందుకు చంద్రబాబు నిర్ణయించారని తెలిపారు. వారి చదువుకు తగిన ఉద్యోగ భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. వైసిపి నాయకులు చేస్తున్న కుట్ర రాజకీయాల్లో వాలంటీర్ల బలికావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు పోలిపల్లి జగన్, బుంగా నాగరాజు, బొడ్డుపల్లి నాని, శ్రీను, బొంతు సత్యనారాయణ ప్రసాద్, ఏడిద శ్రీను, రాయుడు లక్ష్మణరావు, చిట్నీడి దారా ప్రసాద్, సల్మాన్ పాల్గొన్నారు.

జగపతినగరంలో మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - కిర్లంపూడి

కారులో వెళ్తున్న వారికి అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేస్తున్న యూత్ సభ్యులు

కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో శ్రీరామ్ నగర్ యూత్ ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై వెళ్ళే బాటసారులకు, వాహనదారులకు మజ్జిగ, ప్రసాదం పంపిణీ చేశారు. శ్రీరామ్ యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉగాది పండుగను పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, ఈ సంవత్సరం ఎండలు తీవ్రత మరింత ఎక్కువగా ఉందని మజ్జిగను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఎండల తీవ్రత మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి చలివేంద్రాలను ఏర్పాటు చేసే పాదచారులు, వాహనాదారులకు ఎంతో మేలు చేసిన వారం అవుతామని అన్నారు. ఆ దిశగా యువత ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు మొల్లేటి లోవ, దాడి మణికుమార్, మొల్లేటి నాని, సూరిశెట్టి కృష్ణ, కోడెల గంగాధర్, దేవర సతీష్, బద్ది ఆదినారాయణ, బద్ది నాగు, పీలా ప్రసాద్, ఆడారి స్వామి, బోడ్డేటి శివ శంకర్ పాల్గొన్నారు.

50వ డివిజన్‌లో పంతం ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఓటర్లను అభ్యర్థిస్తున్న నానాజీ, అనంతలక్ష్మి, సత్యనారాయణమూర్తి

మన భవిష్యత్.. మన పిల్లల భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి అన్నారు. మంగళవారం పొత్తు గెలవాలి.. పాలన మారాలి అన్న నినాదంతో టిడిపి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు 50వ డివిజన్‌లో జనసేన పార్టీ రూరల్ నియోజకవర్గ అభ్యర్థి పంతం నానాజీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ గ్లాస్ గుర్తుకు ఓటేయాలని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి పాలనలో రాజకీయ నాయకులు ప్రశ్నించే హక్కును కోల్పోయారన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే అక్రమంగా జైల్లో పెట్టారన్నారు. జగన్ అన్యాయంగా, అక్రమంగా దోచుకున్న డబ్బుతో రానున్న ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తామే ఇస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ చేసిన 12లక్షల కోట్ల అప్పుల్లో రెండు లక్షల కోట్ల మాత్రమే ప్రజలకు పంచారని, మిగిలిన సొమ్మంతా దోచుకున్నారని అన్నారు. జగన్ అరాచక పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో కూటమి ఏర్పడిందన్నారు. పింఛన్ల పంపిణీలో వైసిపి నాటకాలు ఆడుతుందన్నారు. ఏప్రిల్ నెల నుంచే అవ్వా తాతలకు రూ.4వేల పింఛను అందిస్తామని, వారు తీసుకున్న మూడు వేలకు అదనంగా మరో వెయ్యి జూలై నుంచి ఇచ్చే పింఛన్‌తో కలిపి చంద్రబాబు ప్రకటించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ కూటమి అభ్యర్థులు పంతం నానాజీ, ఎంపి అభ్యర్థి తంగెళ్ల శ్రీనివాస్‌లను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

15 నుంచి సముద్రంలో చేపల వేట నిషేధం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

సముద్ర జలాల్లో ఈ నెల 15 నుంచి జూన్ 14 తేదీ వరకూ చేపల వేటను నిషేధం విధించినట్లు మత్స్యశాఖ ఎఫ్‌డిఒ రామకృష్ణ మంగళవారం తెలిపారు. యాంత్రిక పడవలు, మేకనైజ్డ్, మోటారు బోట్ల ద్వారా జరిగే అన్ని రకాల చేపల వేటను 61 రోజుల పాటు నిషేధిస్తున్నట్లు తెలిపారు. సంతానోత్పత్తి కాలంలో తల్లి చేపలు, రొయ్యలను సంరక్షించడం, వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం ద్వారా మత్స్య సంపదను పెంపొందించేందుకు ఈ నిషేధం విధించారని తెలిపారు. ఈ మేరకు మత్స్యకారులు సహకరించాలని కోరారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించిన బోట్ల యజమానులకు ఆంధ్రప్రదేశ్ సముద్ర మత్స్య క్రమబద్ధీకరణ చట్టాన్ని అనుసరించి శిక్ష పడుతుందన్నారు. అలాగే బోట్లు, మత్స్య సంపదను స్వాధీనం చేసుకుని జరిమానా విధిస్తారన్నారు. చేపలవేట నిషేధం సక్రమంగా అమలయ్యేందుకు మత్స్య శాఖ, కోస్ట్ గార్డ్, కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవీ, రెవెన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేస్తామన్నారు.

పార్టీలో చేరిన వారితో ఎంఎల్ఎ రాజప్ప

కాండ్రకోటలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని కాండ్రకోట గ్రామంలో మంగళవారం రాత్రి ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరారు. పార్టీలో చేరిన వారికి రాజప్ప కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారంతా రాబోయే ఎన్నికల్లో టిడిపి, జనసేన పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని అన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపును ఇస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో వైసిపి వార్డ్ సభ్యుడు మొటిపల్లి దుర్గ, వాలంటీర్ తోట రవి, పర్ల వీరబాబు, ఆనంద్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు, ఎలిశెట్టి నాని, మొయిళ్ళ కృష్ణమూర్తి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరికి శుభాకాంక్షలు తెలిపుతున్న మంత్రి

గూడూరి కార్యాలయంలో ఉగాది వేడుకలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వైసిపి రాజమహేంద్రవరం ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కార్యాలయంలో ఉగాది వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ బద్ధంగా జరిగిన ఉగాది వేడుకల్లో పార్లమెంటరీ నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణతోపాటు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, పరిశీలకులు రావిపాటి రామచంద్రరావు, రాష్ట్ర తెలుకుల గాండ్ల కార్పొరేషన్ చైర్ పర్సన్ సంకీశ భవానీ ప్రియా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉగాది వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఉగాది వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఆలయాల్లో, వివిధ రాజకీయ పార్టీ ల కార్యాలయాల్లో, కళాశాల్లో ఈ వేడుకలు జరిగాయి. పలువురు ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

అమలాపురం శ్రీ క్రోధి నామ తెలుగు సంవత్సరం కోనసీమ జిల్లా వాసుల అందరి జీవితాల్లో సుఖశాంతులు వెలుగులు నింపా లని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. మంగళవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జిల్లా ఏర్పడిన తర్వాత వరుసగా రెండవ ఏడాది స్థానిక కలెక్టరేట్లో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలను ప్రభుత్వ పరంగా సాంప్రదాయ బద్ధంగా వేద పఠనం పంచాంగ శ్రవణాలతో తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నూతనంగా జిల్లా ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిందని బంద స్ఫూర్తితో బాధ్యతాయుతంగా జిల్లా అభివ ద్ధికై విధులు నిర్వహించిన అందరికీ సందర్భంగా కతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా ఈ నూతన ఏడాదిలో అందరూ ఆయురారోగ్యాలతో జీవించడానికి అనువుగా జీవన శైలి అలవర్చుకోవాలన్నారు. వ్యవసాయ ఆధారిత జిల్లాగా ఉన్న కోనసీమలో గత రెండేళ్ళుగా డ్రెయినేజీ సమస్య లను పరిష్కరిస్తున్నామని అన్నారు. ఇంకా కొన్ని సమస్యలు మిగిలి ఉన్నాయన్నారు... వీటిని ఏడాదిలో పూర్తి చేసి ఖరీఫ్ సీజన్లో రైతులు పండిం చిన పంట ముంపు బారిన పడ కుండా అధిక దిగుబడుగులు సాధించే విధంగా కషి చేస్తామ న్నారు జిల్లా ప్రజలందరికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో సకల అనుభూతులు మిశ్రమంగా ఇంటింటా జరుపుకునే సాంప్రదాయ వేడుక అన్నారు. పంచాంగ శ్రవణం చేసిన కొమనాపల్లి సూర్యనారాయణ చార్యులు మరియు ఆరుగురు అర్చక స్వాములకు జిల్లా కలెక్టర్ పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఒ వెంకటేశ్వర్లు, డిఆర్డిఎ పీడీ వి.శివశం కర్ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, పశుసం వర్ధక అధికారి వెంకట్రావు, డిటిఒ రామనాథం, పంచాయతీరాజ్ ఎస్ఇ టిచంటిబాబు, డిఇఒ కమల కుమారి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ టి.వైద్యనాథ్ శర్మ, ఎఒ సిహెచ్.వీరాంజనేయ ప్రసాద్, ఎల్డిఎం కె.శ్యాంబాబు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ డి.నాగమ ల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

రామచంద్రపురం క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు పట్టణం లోని మోడరన్ అకడమిక్ కళాశాల లో మంగళవారం సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు.డైరెక్టర్ ఆర్. ఉమాదేవి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పండితులచే పంచాంగ శ్రవణ కార్యక్రమం నిర్వహించారు. తెలుగుసంప్రదాయాన్ని ప్రతిబింబించే వస్త్రధారణతో విద్యార్థులు వేడుకలకు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత లయిన్ జివి.రావు మాట్లాడుతూ ఈ నూతన ఉగాది తెలుగు ప్రజలందరికీ ఆనంద ఆరోగ్య ఐశ్వర్యాలు కలుగజేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అందరికీ ఉగాది పచ్చడిని అందజేశారు.ఈ కార్యక్రమంలోహైస్కూల్ హెచ్ఎం. ఎం.చిట్టిబాబు,డిగ్రీ అకడమిక్ డైరెక్టర్ కె సాయిరాం చౌదరి, మోడరన్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

మండపేట మండలంలోని ద్వారపూడి గ్రామానికి చెందిన జనసేన నాయకులు, కార్యకర్తలు మండపేటశాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలసి ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యేను పూలమాలల, దుశ్శాలువాలతో సత్కరించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జనసేన నాయకులు మాట్లాడుతూ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ప్రతీ కార్యకర్త ఒక సైనికుడిలా అంకితభావంతో పనిచేసి ఎంఎల్ఎ వేగుళ్ల విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ద్వారపూడి జనసేన పార్టీ అధ్యక్షులు చింతా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మండా వీరభద్రరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు లక్ష్మీ వీరభద్రరావు, చిన్నేటి శ్రీనివాసరావు, చిక్కాల రాజ, సత్తి వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు** అప్పనపల్లి లో శ్రీ దేవి, భూదేవి సమేతంగా కొలువు దీరిన బాలబాలాజీ స్వామి ఉత్సవ మూర్తులు ఎదుట మంగళవారం వేద పండితులు క్రోధ నామ సంవత్సరఉగాది పంచాంగ శ్రవణం చేశారు సహాయ కమిషనర్ గ్రంధి మాధవి మాట్లాడుతూ క్రోధ నామ సంవత్సరం లో స్వామి వారి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోత్సవాలతో ఉండాలని ఆకాంక్సించారు. వేద పండితులు, ఆలయఅర్శకులను శాలువా తో సత్కరించి నూతన వస్తాలు, పంచాంగం అందజేశారు. పంచాంగ శ్రవణం కు హాజరైన భక్తులు అందరికి పంచాంగాలు అందజేశారు.

కలెక్టర్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

అప్పనపల్లి బాలబాలాజీ ఆలయంలో వేదపండితులకు సత్కారం

మోడరన్ కళాశాలలో ఉగాది వేడుకలు

మండుతున్న ఎండలు

- నిర్మానుష్యంగా రహదారులు
- జ్యూస్‌లు, శీతలపానీయాలకు పెరిగిన డిమాండ్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. గత కొద్ది రోజుల నుంచి 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలకు జనం అల్లాడుతున్నారు. ఉక్కపోతతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రజలు ఎవరు బయటకు రావాలంటే భయపడుతున్నారు. దీంతో మెయిన్ రోడ్లన్నీ జనసంచారం లేక కర్ఫ్యూ వాతావరణాన్ని తలపిస్తున్నాయి. మధ్యాహ్న సమయంలో వ్యాపారాలు లేక వ్యాపారస్తులు సైతం షాపులు మూసివేసి ఇంటిదారి పడుతున్నారు.ఏప్రిల్ నెలలోనే ఈ విధంగా ఉంటే మే జూన్ నెలలో పరిస్థితి ఎలా ఉంటుందోనని గోదావరి జిల్లాల ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ఎండలు మండిపోవడంతో శీతల పానీయాలు షాపులు, జ్యూస్ సెంటర్లు కిటకిటలాడుతున్నాయి. జ్యూస్‌లకు, శీతల పానీయాలకు డిమాండ్ పెరిగింది. పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బ బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు చెబుతున్నారు.

నిర్మానుష్యంగా ద్రాక్షారామ-యానాం మెయిన్ రోడ్డు

నిరుపయోగంగా వెంకటాయపాలెం బస్టాండ్

- 1979లో నిర్మాణం
- 10 ఏళ్లుగా పట్టించుకోని ఆర్‌టిసి అధికారులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

వెంకటాయపాలెంలో నిర్మించిన బస్టాండ్ నేడు నిరుపయోగంగా తయారయింది. ఇక్కడ నిర్మించిన ఈ బస్సు స్టాండ్ షెడ్డు పూర్తిగా పాడవడంతో ప్రయాణికులు ఎండలో నిలబడి ప్రయాణం సాగిస్తున్నారు. దీనికి సంబంధించిన వివరాలు పరిశీలిస్తే రామచంద్రపురం మండలంలోని వెంకటాయపాలెం గ్రామం వద్ద 1979లో బస్ షెల్టర్ నిర్మాణం జరిగింది. అప్పటి ఎంఎల్ఎ పిల్లి అప్పారావు చొరవతో దీనిని నిర్మించారు. వెంకటాయపాలెం పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపయోగపడే విధంగా మెయిన్ రోడ్ నానుకుని దీని నిర్మాణం కొనసాగించారు అప్పటి పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి ఐఎఎస్ వి.నారాయణ రావు దీనిని ప్రారంభించారు. అప్పటినుంచి కొంతకాలం సేవలందించిన ఈ బస్ షెల్టర్ గత పదివేలుగా శిథిలావస్థకు చేరుకోవడంతో పైన రేకులు కూడా ఊడిపోయాయి. కూర్చునేందుకు కూడా వీలు లేకుండా పోయింది దీంతో ప్రయాణికులు ఎండలో నిలిచి ప్రయాణాలు కొనసాగించవలసి వస్తుంది. ఆర్‌టిసి అధికారులు ఈ బస్సు యాత్రకు కనీసం మరమ్మతులు కూడా చేయకపోవడంతో ఇది నిరుపయోగంగా పడి ఉంది. అప్పటి ఎంఎల్ఎ పిల్లి అప్పారావు ఎంతో ఆశయంతో దీనిని ఏర్పాటు చేసిన ఇది నిరుపయోగంగా ఉండటంతో దాత ఆశయాలకు విఘాతం ఏర్పడింది. దీనిపై అధికారులు స్పందించి బస్సు షెల్టర్ ను ఆధునికీకరించాలని ప్రయాణికులకు కూర్చునేందుకు ఏర్పాట్లు చేయాలని మంచినీటి సౌకర్యం కల్పించాలని, పరిసర ప్రాంతాల ప్రయాణికులు, గ్రామస్తులు కోరు తున్నారు.

వెంకటాయపాలెం బస్‌షెల్టర్(ఇన్‌సెట్)లో శిథిలమైన రేకులు

అప్పట్లో ఆర్‌టిసి ఏర్పాటు చేసిన శిలాఫలకం

ఎస్‌టియు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి -మామిడికుదురు

ఎస్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో మామిడికుదురు అంబేద్కర్ కామ్యూనిటీ హాల్ నందు మండల శాఖ అధ్యక్షులు కారుపల్లి కళ్యాణ్ బాబు అధ్యక్షతన సోమవారం రాత్రి ముస్లింఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు రంజాన్ మాసం సందర్భంగా ఇఫ్తార్ విందు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నాగిరెడ్డి శివప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చొప్పల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సరిదే సత్య పల్లంరాజు, సయ్యద్ రజి తదితరులు పాల్గొన్నారు.

పన్నుల చెల్లింపులపై రాయితీ

ప్రజాశక్తి- మండపేట

2024 - 25వ ఆర్థిక సంవత్సరానికి వున్న ఆస్తి పన్ను, ఖళీ స్థలం పన్ను, కుళాయి పన్నులు ఈ నెల 30వ తేదీలోగా ఏక మొత్తంగా చెల్లింపులు చేస్తే 5 శాతం రిబేట్ (తగ్గింపు) ఇస్తున్నట్లు మండపేట మున్సిపల్ కమిషనర్ రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, ఆర్థిక లబ్ది పొందాలని పట్టణ ప్రజలను కమిషనర్ కోరారు.

వెలంపాలెంలో సూర్యప్రకాష్ పర్యటన

ప్రజాశక్తి -రామచంద్రపురం

మండలంలోని వెలంపాలెం గ్రామంలో మంగళవారం వైసిపి అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు నాయకులు వైసిపిలో చేరారు. వారికి సూర్యప్రకాష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో సిఎం జగనన్న పాలన ఒక సువర్ణ అధ్యయంగా నిలిచిపోతుందని అన్నారు. సంక్షేమ పథకాలు చూసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మండల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన గ్రామ ప్రముఖులు

పాల్గొన్న పలువురు ప్రముఖులు

చొప్పెల్లలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-ఆలమూరురూరల్

మండలంలోని చొప్పెల్ల ఇందిరా కాలనీలో నవచైతన్య సాంఘిక సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహాన్ని పలువురు ప్రముఖులు మంగళవారం హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా సంఘ సభ్యులను ముందుగా అభినందించారు. అలాగే అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు ప్రముఖ లాయర్ ఆంకాళ్ళ పథ్వీరాజ్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎఇ సరేళ్ల ఏలియా బాబు, స్థానిక ప్రముఖ లాయర్ కె.సునీల్ కుమార్, నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు కొత్తియ్య, సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతరలు

ప్రజాశకి-యంత్రాంగం

పలు గ్రామాల్లో అమ్మవార్ల జాతరలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.

మండపేట మండలంలోని కేశవరంలో ముసలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏటా ఉగాది పర్వదిన సందర్భంగా అమ్మవారి జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని పెద్ద ఎత్తున దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా కేశవరం ముసలమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి దూలం వెంకన్నబాబు పాల్గొని విశేష పూజలు చేశారు.

మామిడికుదురు నగరం గ్రామ దేవత దొడ్డి గంగాలమ్మ జాతర మహోత్సవరం సోమవారం రాత్రి త్రీన్ మార్ విన్యాసాలు, గరగ నత్యాలు, బాణా సంచా కాల్పులతో నిర్వహించారు. ఉగాది సందర్భంగా మంగళవారం యాత్రికులు అమ్మవారికి నైవైద్యాలు సమర్పించారు అధిక సంఖ్యలో యాత్రికులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అమ్మవారి జాతర సందర్భంగా ఆధ్యాత్మిక, సాంసతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని నిర్వహక కమిటీ తెలిపింది.

నిడదవోలు నియోజకవర్గంలో

సైకిల్ గుర్తు గల్లంతు...

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

నిడదవోలు నియోజకవర్గంలో సైకిల్ గుర్తు గల్లంతైంది. పొత్తులో భాగంగా అసెంబ్లీ నియోజకవర్గ సీటు జనసేన పార్టీకి, ఎంపీ టిక్కెట్ బిజెపికి వెళ్లిపోయాయి. దీంతో రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తు గల్లంతుకానుంది. కూటమి అభ్యర్థికి ఆయన ఇంటి పేరు, పార్టీ గుర్తు పెద్ద సమస్యగా తయారైంది. సార్వత్రిక ఎన్నికలకు నిడదవోలు నియోజకవర్గం నుంచి కూటమి నుంచి జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ పోటీలో నిలిచారు. ఇంతవరకు ఒకరకంగా బాగానే ఉన్నా, ఎంఎల్ఎ అభ్యర్థిత్వం కోరుకున్న, నియోజకవర్గ ప్రజలకు సుపరిచితమైన స్థానికుడు కుందుల సత్యనారాయణ ఇంటిపేరుకు దగ్గరగా కందుల దుర్గేష్ పేరు ఉండడంతో అనేక పర్యాయాలు నాయకులు తమ ప్రసంగాలలో కందుల దుర్గేష్ బదులుగా కుందుల దుర్గేష్ అని పిలవడం పరిపాటైంది. ఇదిలా ఉండగా టిడిపి సైకిల్ గుర్తు నియోజకవర్గ ఓటర్లలో నాటుకుపోయింది. ఇప్పుడు పొత్తులో భాగంగా దుర్గేష్‌కు గాజు గ్లాస్ గుర్తుగా వచ్చింది. ఇది కూడా తికమక పెడుతోంది. ఈ మధ్య మూడు పార్టీల ఆత్మీయ సమావేశాల్లో నాయకులు సైకిల్ గుర్తుకే ఓటు వేయాలని చెప్పడం, అనంతరం, నాలుక కరుచుకుని గాజు గ్లాసు గుర్తుగా చూపించడంతో ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు. నిడదవోలు నియోజకవర్గంలో అధిక శాతం టిడిపి కేడర్ ఉంది, కాని అసెంబ్లీ సీటు జనసేన పార్టీకి దక్కింది. రాజమండ్రి ఎంపీగా బిజెపి అభ్యర్థి పురంధేశ్వరి నుంచి పోటీ చేస్తున్నారు. రెండు ఓట్లలో ఒక్కటి కూడా సైకిల్ గుర్తు లేకపోవడంతో టిడిపి కేడర్‌లో కొంత అసంతృప్తి ఉంది. నాయకులు, కార్యకర్తలు ఓటర్లకు ఏం చెప్పాలో తెలియక ఇబ్బందులు పడుతున్నారు.

విజెఎస్‌లో బి ఎంప్లాయిబుల్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి - రాజానగరం

స్థానిక దివాన్ చెరువులోని విజెఎస్ ఫార్మసీ కళాశాలలో ప్రైమ్ స్టెప్ న్యూఢిల్లీ ఆధ్వర్యంలో సీనియర్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ ఇఆర్ ఆకాంక్ష సింగ్ 'బి ఎంప్లాయిబుల్' అనే అంశంపై రెండు రోజులపాటు వర్క్ షాప్ నిర్వహించారు. కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్ ఫార్మసీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, మైండ్ మ్యాపింగ్, స్వాట్, రెస్యూమ్ రైటింగ్, గ్రూప్ డిస్కషన్, ఈమెయిల్ రైటింగ్, ఇంటర్వ్యూ స్కిల్స్ టీం వర్క్ అనే అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. బి.ఫార్మశీ మూడు, నాలుగో సంవత్సర విద్యార్థులకు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ తరగతులు రెండు రోజులపాటు నిర్వహించామన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర మాట్లాడుతూ విద్యార్థులకు కమ్యూనికేషన్స్ స్కిల్స్, డెవలప్‌మెంట్, ఇంటర్వ్యూ స్కిల్స్‌ను పెంపొందించేందుకు ఈ వర్క్ షాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. కళాశాల చైర్‌పర్సన్ శకుంతల మాట్లాడుతూ బి.ఫార్మసీ విద్యతో పాటు విద్యార్థులు కోర్సు అనంతరం క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఎంపికయ్యే విధంగా ఇంటర్వ్యూ స్కిల్స్ నేర్చుకోవడానికి ఈ వర్క్ షాప్ ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నర్సరీ అసోసియేషన్ కార్యాలయం వద్ద

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని కడియపులంక సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు మల్లు పోలరాజు పాలకవర్గంతో కలిసి చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోలరాజు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పని చేస్తున్న నర్సరీ కూలీలు, రైతులు, వాహనదారుల దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగ పడుతుందన్నారు. ఎండలు తగ్గేవరకూ చలివేంద్రం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెనుమాక కొండబాబు, కార్యదర్శి గాద నాగేశ్వరరావు, డైరెక్టర్లు గట్టా కృష్ణభగవాన్, రావిపాటి రామకృష్ణ, తాడాల బాలమురళీకష్ణ, జంగా సుబ్బారావు, పిఆర్ఒ గరగ నాగేశ్వరరావు, అడ్డగర్ల రమేష్, పిల్లా శ్రీనివాస్, నర్సరీ రైతులు పాల్గొన్నారు.

జనసేన కాకినాడ జిల్లా అధ్యక్షునిగా రామస్వామి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జనసేన పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులుగా తుమ్మల రామస్వామి (బాబు) నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ మంగళవారం ప్రకటించారు. అలాగే రెండు శాసన సభ నియోజక వర్గాలకు ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. జగ్గంపేట నియోజక వర్గానికి ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పాటంశెట్టి సూర్యచంద్రను తొలగించారు. ఆయన స్థానంలో తుమ్మలపల్లి రమేష్‌ను నియమించారు. దర్శి నియోజకవర్గానికి ఇన్‌ఛార్జ్‌గా గరికపాటి వెంకట్‌కు బాధ్యతలు అప్పగించారు. ఉంగుటూరు అసెంబ్లీ స్థానం ఎన్నికల నిర్వహణ సమన్వయకర్తగా వట్టి పవన్‌ను నియమించారు.

ఎన్నికల నిర్వహణ కమిటీ కార్యదర్శిగా తోట సుధీర్

కాకినాడ పార్లమెంట్ స్థానానికి ఎన్నికల నిర్వహణకు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి కార్యదర్శిగా తోట సుధీర్ వ్యవహరిస్తారని జనసేన పార్టీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కమిటీలో మల్లాడి రాజేంద్ర, టివి.రామారావు, చిక్కాల దొరబాబు, నల్లా శ్రీధర్, దేవు మధువీరేష్ సభ్యులుగా ఉంటారని తెలిపారు.

దళితునిపై పెత్తందార్ల యువకుల దాడి

ప్రాణాపాయస్థితిలో బాధితుడు

రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలింపు

ప్రజాశక్తి - సీతానగరం రూరల్

కడియం మండలం కడియపు సావరంలో రెండు రోజుల క్రితం దళిత యువకులపై జరిగిన దాడి ఇంకా మరువకముందే జిల్లాలో మరో ఘటన చోటు చేసుకుంది. దీనిపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నాయి. సీతనగరం మండలం రఘుదేవపురం గ్రామంలో బ్రాందీ షాపునకు వెళ్లే మెయిన్ రోడ్డులో 20 మంది పెత్తందారులకు చెందిన యువకులు మద్యం సేవించి దళితునిపై దాడి చేశారు. రఘుదేవపురం గ్రామానికి చెందిన పసలపూడి రామకృష్ణ అనే దళితుడుపై దారి ఇవ్వలేదని నెపంతో విచక్షణారహితంగా ఒక్కసారిగా దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అధికారులకు స్థానిక దళిత పెద్దలు ఎప్పటినుంచో రఘువరపురం గ్రామానికి చెందిన శ్మశాన వాటికకు వెళ్లే దారిలో ఉన్న ప్రభుత్వ బ్రాందీ షాపును తొలగించాలని కోరినా అధికారులు స్పందించలేదు. ఇదే ప్రాంతంలో పలుమార్లు దళితులపై దాడులు జరిగాయని గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళితులు కోరుతున్నారు.

మిమ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

విజయనగరం జిల్లా నెల్లిమర్ల మిమ్స్ హాస్పిటల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.సిఐటియు డిమాండ్ చేసింది. సోమవారం ఈ మేరకు సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెకకల రాజ్‌కుమార్ ఓ ప్రకటనను విడుదల చేశారు. విజయనగరం జిల్లా మిమ్స్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న ఉద్యోగుల తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 62 రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారని తెలిపారు. అయినా రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం స్పందించడం లేదన్నారు. దీంతో విజయనగరంలో తోటపాలెం ఎల్‌బిజి భవన్ నుంచి మయూరి జంక్షన్ మీదగా కాంప్లెక్స్ వరకు ఉద్యోగులు ర్యాలీ, కాంప్లెక్స్ వద్ద రాస్తారోకో చేసి బైఠాయింపు చేశారని అన్నారు. ఆందోళన చేస్తున్న ఉద్యోగులపై, మహిళలపై స్థానిక పోలీసులు విరుచుకుపడ్డారని, తోపులాటలో మహిళల స్పృహ తప్పి పడిపోయినా పట్టించుకోలేదని విమర్శించారు. పోలీసులు అక్రమంగా 90 మందిని అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిసుందన్నారు. వెంటనే మిమ్స్ ఉద్యోగులు న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వారికి మద్దతుగా జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. 20 సంవత్సరాలుగా కష్టపడి పనిచేసి మిమ్స్ సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన ఉద్యోగులను రోడ్డున పడేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి యూనియన్‌తో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కావాల్సింది ఇంజిన్లు కాదు..అభివృద్ధి

మీడియాతో ఎంపీ భరత్‌రామ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఎన్ని ఇంజిన్లు ఉన్నా అభివద్ధి కనబడనప్పుడు ఫలితం ఏమిటని ఎంపీ, రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్ఎ అభ్యర్థి మార్గాని భరత్‌రామ్ ప్రశ్నించారు. మంగళవారం ఎంపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. డబుల్ ఇంజిన్‌తో కాదు ఈసారి ట్రిబుల్ ఇంజిన్‌తో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని అంటున్న విపక్షాల వ్యాఖ్యలపై ఆయన మాట్లాడారు. ఇంజిన్లు ఎన్ని ఉన్నాయనేది ముఖ్యం కాదని, అభివృద్ధి దిశగా ఏ మేరకు ప్రయాణించింది అన్నదే ప్రధానమన్నారు. ఎపిలో జగన్ సర్కారు అమలు చేసిన సర్కారు, అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి దేశంలో ఏ రాష్ట్రంలో అయినా జరిగిందా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం అన్ని పార్టీలూ ఏకమై, డబుల్, ట్రిబుల్ ఇంజన్ల సర్కార్ అంటే ప్రజలేమీ అమాయకులు కాదన్నారు. ఎపిలో వైసిపి ఇంజిన్ ఒకటే ఉంటుందన్నారు. ఇంజిన్ కన్నా శరవేగంగా దూసుకుపోగల సత్తా జగనన్నది అన్నారు.

బిజెపి చిలుక పలుకులు నమ్మేది ఎవరు?

ఎన్నికల వేల బిజెపి నేతలు పలికే చిలుక పలుకులు విని మురిసిపోయే స్థితిలో ప్రజలు లేరని ఎంపీ భరత్ అన్నారు. రాష్ట్రానికి కేంద్రంలో బిజెపి పెద్దలు ఏమేరకు న్యాయం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఏ ఒక్క విషయంలోనూ ఎన్‌డిఎకు క్లారిటీ లేదన్నారు. విభజన హామీల అమలు, ప్రత్యేక హోదా, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రామయ్యపట్నం పోర్టు, రైల్వే జోన్..ఇలా దేనిలోనూ కేంద్రంలోని ఎన్‌డిఎకు, అందులో భాగస్వాములుగా ఉన్న టిడిపి, జనసేనలకూ క్లారిటీ లేదన్నారు. మరి ఏ ఒప్పందంతో టిడిపి, జనసేనలు బిజెపితో పొత్తుకు వెంపర్లాడాయో తెలపాలన్నారు. మిత్రుల పొత్తులో డొల్లతనం కోరుకొండ మండలం బూరుగుపూడి సమావేశంలో బయట పడిందని ఆయన ఎద్దేవా చేశారు. ఫ్లెక్సీలో టిడిపికి చెందిన ఒక నేత ఫొటో లేకపోవడంతో గందరగోళం ఏర్పడి, చివరికి సమావేశమే రద్దయినట్లు పత్రికల్లో వచ్చాయన్నారు. ఇవేం రాజకీయాలు, ఇవేం సమావేశాలని విమర్శించారు. ఇదేనా కూటమి. ఇదేనా మిత్రుల మధ్య ఐక్యత అని ఎద్దేవా చేశారు. ఈ కూటమికి పొరపాటున అధికారం అప్పగిస్తే రాష్ట్రం అతుకుల బొంతలా మారుతుందన్నారు. చిత్తశుద్ధితో ఆలోచించి రాష్ట్రాన్ని అభివద్ధి చేస్తున్న సీఎం జగన్మోహన్‌రెడ్డిని మరోసారి గెలిపించాలని కోరారు.

విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీ మార్గాని భరత్

అధికారంలోకి వస్తాం... అభివృద్ధి చేసి చూపిస్తాం

టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రానున్న ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తామని, అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తామని కూటమి బలపర్చిన రాజమహేంద్రవరం సిటీ టిడిపి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్‌నగర్‌లో రాజమహేంద్రవరం పార్లమెంట్ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి తనయుడు దగ్గుబాటి హితేష్ చెంచురామ్‌తో కలిసి అంగన్‌వాడీ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి కప్పల వెలుగుకుమారి, డివిజన్ ప్రెసిడెంట్ నగరబోయిన రామకృష్ణ, రాజమండ్రి పార్లమెంట్ ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి బొర్రా చిన్ని, ఉపాధ్యక్షులు రాయి అప్పన్నబాబులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టో, రాజమండ్రి అభివద్ధి కోసం ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోను ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలకు అందించారు. తనను ఎంఎల్ఎగా, దగ్గుబాటి పురంధేశ్వరిని ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నగరంలో జరిగింది సుందరీకరణ మాత్రమేనని, అభివృద్ధి కాదన్నారు. ఆ పనులతో స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజా ధనాన్ని చాలా వరకూ దుర్వినియోగం చేశారన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత అభివృద్ధి పనులు చేస్తామన్నారు. స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. గౌతమి ఘాట్, సరస్వతి ఘాట్, పుష్కర ఘాట్లను అనుసంధానం చేస్తూ రివర్ ఫ్రంట్ అభివద్ధికి కషి చేస్తామన్నారు. టెంపుల్ టూరిజానికి సంబంధించి సర్క్యూట్ ద్వారా ట్రాన్స్‌పోర్ట్, రెస్టారెంట్ తదితర వాటిని అభివృద్ధి చేస్తామన్నారు. రాజమండ్రి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు స్కాలర్‌షిప్‌లు ఇస్తామన్నారు. మెగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి ప్రధాన క్రీడలకు కోచింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. నేరాల నియంత్రణ కోసం రాజమండ్రి రక్షణ దళం ఏర్పాటు చేస్తామన్నారు. ఎమర్జెన్సీ కాల్ బాక్స్‌లను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేస్తామన్నారు. ఆరోగ్యానికి సంబంధించి రాష్ట్రంలోనే తొలిసారిగా హెల్త్ ఎటిఎంల్‌ను దశలవారీగా ఏర్పాటు చేస్తామన్నారు. రాజమండ్రిలో ఐటీ స్టార్టప్ కంపెనీ ఏర్పాటుకు అనుకూలంగా ఇంక్యూబేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. మంచి ఆలోచనలు, నిర్ణయాలతో తాము ముందుకు వెళుతున్నామని తమను ఆశీర్వరించి ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, ట్రేడర్స్ సెల్ నగర అధ్యక్షులు మస్తాన్ చౌదరి, వాసిరెడ్డి బాబి, సూరంపూడి శ్రీహరి, నాయకులు బి.సత్యవతి, మల్లెల శ్రీను, ఏలూరి దేవీప్రసాద్, రామకష్ణ, పాలగొలుసుల సత్యనారాయణ, పతివాడ సూరిబాబు, దాపట్ల చిన్ని, రమణమ్మ, గుర్రాల నారాయణమ్మ అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్లను అభ్యర్థిస్తున్న ఆదిరెడ్డి వాసు